WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epaperteluguj yothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 13 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శనివారం 6 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

విలేకరులు కావలెను

తెలుగు జ్యోతి

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలుబడుతున్న తెలుగు దినపత్రికలో పనిచేయుటకు జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గాల వారిగా ఆర్సి ఇన్చార్జీలు మండలాల వారీగా విలేకరులు కావలెను అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి...?

97009 59506

## కర్రెగుట్టల్లో ప్రగతి 'పథాలు'

- చివరి దశకు చేరుకుంటున్న రహదారి నిర్మాణాలు
- అభయారణ్యంలో అభివృద్ధి పనులు వేగవంతం
- 28 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి
- ఎకో టూరిజంగానూ రూపొందించేందుకు ఏర్పాట్లు
- ఛత్తీస్‌గఢ్ నుంచీ 10 కిలోమీటర్ల రహదారి పనులతో రాకపోకలకు మార్గం సుగమం
- కర్రెగుట్టల్లో అభివృద్ధి పనులు



హైదరాబాద్

కర్రెగుట్టల పేరు వినగానే మావోయిస్టులకు కంచుకోట, దట్టమైన అటవీ ప్రాంతంగానే మదిలో మెదులుతుంది! తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఇరు రాష్ట్రాల్లో ఈ దండకారణ్యం విస్తరించి ఉంది. సెలయేళ్లు, వాగులు, గుహలు, కొండలకు నిలయమైన ఈ ప్రదేశం ఎన్నో ఏళ్లుగా మావోయిస్టులకు పెట్టనికోటగా వర్ధిల్లింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ చేపట్టడం ద్వారా - మిగతా3లో



### పారిశ్రామిక వ్యర్థాలతో
## రోడ్ల నిర్మాణం

- వన్యప్రాణుల కోసం సేఫ్ టన్నెల్స్
- గ్రీన్ హైవేల దిశగా ఎన్‌హెచ్ఏఐ అడుగులు
- థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌తో రహదారుల నిర్మాణం
- వర్షపు నీటి సేకరణకు 13 సరోవరాలు
- శబ్ద కాలుష్యం నుంచి రక్షణ కోసం శబ్ద నిరోధకాల ఏర్పాట్లు

## అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు



- తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు
- విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది
- కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి.
- రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా చాటాయి
- రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు

హైదరాబాద్

రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. 2014 జూన్ 2న రాష్ట్ర విభజన అధికారికంగా జరిగింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు. విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది. కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. ఉమ్మడి రాష్ట్రపరంగా దక్షిణాది రాష్ట్రాల్లో వెనుకబాటు కనిపించినా.. రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా - మిగతా3లో

## కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది
- గత 12 ఏళ్లుగా కాంగ్రెస్ గందరగోళాన్ని సృష్టిస్తూ అవకాశాలకై ప్రయత్నిస్తోంది
- కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారు
- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు





### బంగాల్, బిహార్, త్రిపురల్లో
## జనాభా మార్పులను సహించబోం

- దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, సరిహద్దుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

### లాసెట్‌లో మావోయిస్టు
## మాజీ అగ్రనేత సత్తా



- 349వ ర్యాంకు సాధించిన దేవ్‌జీ
- ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్ష రాసిన మావోయిస్టు మాజీ అగ్రనేత
- గురువారం విడుదలైన లాసెట్ ఫలితాల్లో సత్తా
- 57 మార్కులు సాధించి 349వ ర్యాంకు కైవసం చేసుకున్న తిప్పిరి తిరుపతి



## గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

- పాకిస్థాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్
- గిల్గిత్-బాల్టిస్థాన్ ప్రాంతం మాదే, వెంటనే ఖాళీ చేయండి
- పాక్ ఎన్నికల ప్రణాళికపై భారత్ ఆగ్రహం




### ఆ ప్రాజెక్టులను ఏడాదిలోగా
## పూర్తిచేస్తాం



- బీఆర్ఎస్ 10 ఏళ్లు, నా 30 నెలల పాలనపై చర్చకు సిద్ధమా?
- కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్
- కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- పాలమూరు గడ్డపై భవిష్యత్‌లో ఒక్కరిని కూడా గెలవనివ్వమని శపథం
- కేసీఆర్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని సవాల్

హైదరాబాద్

పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ జెండా ఎగురనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి శపథం చేశారు. గద్దెలు దిగాలి, దిమ్మెలు కూలాలి అని అన్నారు. పాలమూరు గడ్డపై భవిష్యత్?లో ఒక్కరిని కూడా గెలవనివ్వమని అన్నారు. 30 నెలల కాంగ్రెస్ పాలన చెబితే రామాయణం, రాస్తే భారతం అవుతందన్నారు. కేసీఆర్ పదేళ్లపాలన, తన 30 నెలల పాలనపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. పాలనపై చర్చలో తాను ఓడితే క్షమామణ చెబుతానని రేవంత్ రెడ్డి అన్నారు. జడ్చర్ల సమీపంలోని గంగాపూర్ వద్ద బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గోదావరి జలాల్లో జరిగిన అన్యాయంపై మహారాష్ట్ర సీఎంను అడుగుతామని, అవసరమైతే కదుగుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాగైనా తుమ్మిడిహట్టి వద్ద గోదావరిపై ప్రాణహిత- చేవెళ్ల కడతామన్నారు. గోదావరి - మిగతా3లో



## భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

- 5గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ల అభివృద్ధి
- డేటా సెంటర్ దిగ్గజం ఎయిర్‌ట్రంక్ భారీ ప్లాన్
- ఇండియాలో రూ.3లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధం

# సామాజిక ఆరోగ్య కేంద్రం లో మొక్కలు నాటే కార్యక్రమం





శ్రీకాకుళం జిల్లా తెలుగు యువత స్పోక్స్ పర్సన్ "నవిరి చిన్నారావు"

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :** ఆమదాలవలస లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం శ్రీకాకుళం జిల్లా ఆరోగ్య సమన్వయ అధికారి డాక్టర్ కే ఎన్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మరియు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ గాజుల కొల్లివలస పంచాయతీ టీడీపీ ఇన్చార్జి పొలం శ్రీనివాసరావు మరియు శ్రీకాకుళం జిల్లా తెలుగు యువత స్పోక్స్ పర్సన్ నవిరి చిన్నారావు సోపేటి తిరుపతిరావు మరియు హాస్పిటల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం టిడిపి శ్రీకాకుళం జిల్లా తెలుగు యువత స్పోక్స్ పర్సన్ నవిరి చిన్నారావు మాట్లాడుతూ ప్రకృతి మన అవసరాలను తీర్చగలదు కానీ మన అత్యాశను తీర్చ లేదన్న మహాత్మా గాంధీ మాటలు నేడు మరింత ప్రాసంగికంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ పేరుతో సహజ వనరులపై పెరుగుతున్న ఒత్తిడి ప్రపంచాన్ని తీవ్రమైన పర్యావరణ సంక్షోభం వైపు నెడుతోంది. వాతావరణ మార్పులు, నీటి కొరత, కాలుష్యం, జీవవైవిధ్య నష్టం వంటి సమస్యలు ఇక గణాంకాల్లో మాత్రమే కనిపించే అంశాలు కావు; అవి మన దైనందిన జీవితంలో భాగమయ్యాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రకృతిని కాపాడుకోవాల్సిన అత్యవసరతను మరోసారి ప్రపంచానికి గుర్తుచేస్తోంది. ప్రతి సంవత్సరం జూన్ 5న నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించడమే కాకుండా, ప్రభుత్వాలు, పరిశ్రమలు, పౌర సమాజం తమ బాధ్యతలను పునరాలోచించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది అని అన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన బీఆర్ఎస్ నేత వీరారెడ్డి నరేందర్ రెడ్డి

"మొక్క నాటుదాం.. ప్రకృతిని కాపాడుదాం.. హరిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం"



**తెలుగు జ్యోతి న్యూస్ కొంపల్లి:జూన్ 5**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్‌పార్క్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు హనుమంతరావు, ట్రెజరర్ రవితో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. భూమిని కాపాడటం అంటే భవిష్యత్ తరాలను కాపాడటమేనని, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ప్రకృతి వనరుల క్షీణత మానవాళికి తీవ్రమైన సవాళ్లుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చిన ఆయన, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని ఆదా చేయడం, ప్రకృతిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని అన్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. "=వంబవివ ౹ాశ్రీఖరఅషి -- ఝుజవ ఔఫ్వతీ -- ఝుజవ చీఫ్‌బతీవ" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించిన ఆయన, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. చివరగా, "మొక్క నాటుదాం... ప్రకృతిని కాపాడుదాం... హరిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో ఘనంగా ప్రారంభమైన 'యాపిల్ డేస్'







**తెలుగుజ్యోతి హైదరాబాద్, జూన్ 5:** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ విక్రయ సంస్థ బజాజ్ ఎలక్ట్రానిక్స్ నిర్వహిస్తున్న 'యాపిల్ డేస్' ప్రత్యేక అమ్మకాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జూన్ 5 నుంచి జూన్ 15 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్ని బజాజ్ ఎలక్ట్రానిక్స్ దుకాణాల్లో ఈ ఆఫర్లు అందుబాటులో ఉండనున్నాయి. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి సినీ నటి రాశి సింగ్ మరియు నటి ఆద్య రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఫోన్, మ్యాక్‌బుక్, ఐప్యాడ్, యాపిల్ వాచ్, ఎయిర్‌పాడ్స్ వంటి యాపిల్ ఉత్పత్తులపై ప్రత్యేక రాయితీలు ప్రకటించారు. వినియోగదారులకు రూ.9 వేల వరకు నగదు తిరిగి పొందే అవకాశం, రూ.10 వేల వరకు పాత పరికరాల మార్పిడి ప్రోత్సాహకం, 24 నెలల వరకు అదనపు వడ్డీ లేని వాయిదా సౌకర్యం కల్పిస్తున్నారు. అలాగే ఐఫోన్‌లు నెలకు రూ.1,206 వాయిదా నుంచి, మ్యాక్‌బుక్‌లు నెలకు రూ.1,596 వాయిదా నుంచి, ఐప్యాడ్‌లు నెలకు రూ.1,354 వాయిదా నుంచి అందుబాటులో ఉన్నాయి. యాపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్‌లపై కూడా ఆకర్షణీయమైన రాయితీలు ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరికరాలను మరింత అందుబాటు ధరల్లో వినియోగదారులకు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. జూన్ 15 వరకు మాత్రమే ఈ ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉండనున్నందున వినియోగదారులు సమీప బజాజ్ ఎలక్ట్రానిక్స్ దుకాణాన్ని సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని సంస్థ కోరింది.

## జడ్చర్ల.. సీఎం సభకు కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్

పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్ జడ్చర్ల కు పెద్ద ఎత్తున తరలింపు



షాద్ నగర్ ప్రతినిధి జూన్ 5 జడ్చర్లలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన భారీ బహిరంగ సభకు కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా సభకు బయలుదేరాయి. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు మేరకు మహిళా సంఘాల సభ్యులు, గ్రూపు మహిళలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక బస్సుల్లో జడ్చర్లకు చేరుకున్నారు. సీఎం సభ విజయవంతం చేయడంలో కొత్తూరు కాంగ్రెస్ శ్రేణులు కీలక పాత్ర పోషించాయని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమ్మరి జనార్దన్ చారి, చిలకమర్రి నరసింహ, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గోవిందు నాయక్, పెంటయ్య యాదవ్, రాజు, పాశం కృష్ణ, శివకుమార్ గౌడ్, తీగాపూర్ ఆంజనేయులు, బబ్లు, నరసింహా గౌడ్, కొండారెడ్డి సుమన్, విక్రమ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీలైనంత ఎక్కువగా మొక్కలు నాటాలి "ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ "

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి....

వ్యర్థాలను వేరు చేసి రీసైక్లింగ్‌కు ప్రోత్సాహం ఇవ్వాలి.



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :** ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలంలో పెద్దపేట సచివాలయం పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు అనేపు రామకృష్ణ నాయుడు మరియు సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఈ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రకృతిని కాపాడడం, చెట్లు నాటడాన్ని ప్రోత్సహించడం, భూమిని రక్షించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం. పర్యావరణానికి ఎదురవుతున్న సవాళ్లను గుర్తు చేస్తూ, సుస్థిర భవిష్యత్తు కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ రోజు తెలియజేస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## ఒక మొక్క అమ్మ పేరుతో కార్యక్రమంలో పాల్గొన్న నల్ల జై శంకర్ గౌడ్

మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల విజయోత్సవాల్లో భాగంగా ఘనంగా వృక్షారోపణ కార్యక్రమం






**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, జూన్ 5** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ గ్రామం పాటిగ్డలోని రుక్మిణి ఎస్టేట్స్ పార్క్ (286 డివిజన్)లో "ఏక్ పెడ్ మా కే నామ్" (ఒక మొక్క అమ్మ పేరుతో) వృక్షారోపణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర నాయకత్వాల పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ప్రకృతిని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ హరితభారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి బలరాం, నాగరాజ్ గౌడ్, కాలనీ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు. "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. వచ్చే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం హరిత సందేశాలతో, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

## కొర్లకోట బ్రాంచ్ మేనేజర్ "బొడ్డుపల్లి సాయిరాం" ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** ఆమదాలవలస పట్నంలో ఉన్న కొర్లకోట స్టేట్ బ్యాంక్ ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొర్లకోట బ్రాంచ్ మేనేజర్ బొడ్డుపల్లి సాయిరాం మరియు సిబ్బంది కలిసి మొక్కలు నాటి కార్యక్రమం నిర్వహించారు. మేనేజర్ సాయిరాం మాట్లాడుతూ పర్యావరణాన్ని కలుషితం చేయడం వల్ల పెరిగిన ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, వరదలు వంటి పరిణామాలు ఎదురవుతున్నాయి. కలుషితమవుతున్న నేల, నీరు, గాలి మానవాళి మనుగడకు తీవ్ర ముప్పు కలిగిస్తున్నాయి. పర్యావరణాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, గ్రామసభలు వంటివి వివిధ ప్రాంతాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కానామెట్‌లో ప్రభుత్వ భూముల దోపిడీపై సమగ్ర విచారణ జరపాలి

## భూ కబ్జాదారులను కాపాడుతున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి

## కోట్లాది రూపాయల విలువైన అసైన్డ్, యూఎల్‌సీ భూములను రక్షించాలి

## సిపిఐ నాయకులు పనుగంటి పర్వతాలు,

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మే 5:** శేరిలింగంపల్లి మండలం కానామెట్ గ్రామంలో అసైన్డ్, అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) భూములపై భారీ స్థాయిలో జరుగుతున్న అక్రమాలను వెంటనే అరికట్టి, సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1961 నాటి చట్టాల ప్రకారం ఎస్సీ, బీసీ, మైనారిటీ పేద కుటుంబాలకు కేటాయించిన అసైన్డ్ భూములు నేడు భూ మాఫియా చేతుల్లోకి వెళ్లడం అత్యంత దురదృష్టకరమన్నారు. కానామెట్ గ్రామంలోని సర్వే నంబర్లు 41/2, 41/5, 41/7, 41/3, 41/11సూ, 60, 46, 64, 58, 50, 59, 43, 45తో పాటు మరికొన్ని సర్వే నంబర్లలో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంలో అమర్నాథ్ రెడ్డి తన అనుచరులతో కలిసి కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నాడనే తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా కొంతమంది రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా సహకరిస్తూ, భారీ ఆర్థిక లాభాలు పొందుతున్నారనే ఆరోపణలు కూడా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. సాధారణ పేద ప్రజలకు మాత్రం పీఓటీ చట్టం కింద నోటీసులు జారీ చేస్తూ, ప్రభావశీలులైన భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. చట్టం అందరికీ సమానంగా అమలవ్వాలని, పెద్దలకు ఒక న్యాయం – పేదలకు మరో న్యాయం అనే విధానాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అమర్నాథ్ రెడ్డి కార్యకలాపాలు కేవలం కానామెట్‌కే పరిమితం కాకుండా గండిపేట, గోపనపల్లి తదితర ప్రాంతాలకు కూడా విస్తరించాయని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ భూ అక్రమాల్లో భారీ ఆర్థిక లావాదేవీలు, అక్రమ ఆస్తుల సృష్టి జరిగిన అనుమానాలు ఉన్నందున ఆదాయపు పన్ను శాఖ (ఇన్‌కమ్ టాక్స్), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వంటి కేంద్ర సంస్థలతో కూడా విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. కానామెట్‌లో ప్రభుత్వ భూములను కాపాడాలని, ఇప్పటికే ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకుని అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే ప్రజలను సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు. కే చందు యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే వెంకటస్వామి సిపిఐ జిల్లా సమితి సభ్యులు. టి రాములు ఏఐటీయుసి అధ్యక్షులు జెట్టి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్ ఫ్లైఓవర్‌కు జూన్ 8న సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన







రూ.530 కోట్ల వ్యయంతో మియాపూర్--ఆల్విన్ కాలనీ ఫ్లైఓవర్, అండర్‌పాస్‌ల నిర్మాణం

జూన్ 8న సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఒకే రోజు సుమారు రూ.2,000 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

ఫ్లైఓవర్ నిర్మాణంతో మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్, బాచుపల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం

**తెలుగుజ్యోతి మియాపూర్, జూన్ 5:** మియాపూర్ చౌరస్తా నుంచి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు రూ.530 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఫ్లైఓవర్, అండర్‌పాస్‌లతో పాటు సీఎంసీ ప్రధాన కార్యాలయం మరియు ఇతర అభివృద్ధి పనులకు ఈ నెల 8న సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం, శంకుస్థాపన స్థల ఏర్పాట్లను పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ చరిత్రలో ఒకే రోజు రూ.2,000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం విశేషమన్నారు. మియాపూర్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో కొనసాగుతున్న పలు కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

# కొర్లకోట గ్రామంలో 'మన డబ్బులు - మన లెక్కలు' కార్యక్రమం





సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** కొర్లకోట గ్రామంలో మన డబ్బులు - మన లెక్కలు' అనే అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక పారదర్శకత మరియు మహిళా సాధికారత 'మన డబ్బులు - మన లెక్కలు' అనేది మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలలో పూర్తి పారదర్శకతను తీసుకురావడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల బలోపేతానికి, ఆర్థిక నిర్వహణ, పొదుపు వంటి అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు అని అన్నారు. ఈ–నారీలు, వీవోఏలు, వీవో ఈసీ సభ్యులకు ఆర్థిక నిర్వహణ, పొదుపుపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

## దర్జాగా " వృద్ధుల భూమిని" కబ్జా

### మా భూమిని కాపాడాలని వృద్ధ దంపతులు



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** ఆమదాలవలస పట్టణంలోని సీఎస్పీ రహదారి వైయస్సార్ కూడలి ని అనుకుని ఉన్న సర్వేనెంబర్ 20–2 ఏ( 5), 20–2 ఏ (7) నెంబర్లలో 40 సెంట్లు విస్తీర్ణం బొడ్డేపల్లి రంగనచ నాయుడు పేరున ఉందని వృద్ధ దంపతులను కావడంతో భూమి వద్దకు రాలేకపోతున్నామని మా భూమిని తమ్మినేని వాణిశ్రీ ఆక్రమణ చేశారని మా భూమిని కాపా డాలని వృద్ధ దంపతులు వేడుకున్నారు. టి ఎస్ ఆర్ కాలేజీ నిర్మా ణం చేపట్టిన నాటి నుంచి నిరంతరం మా పొలం పై ఏదో ఒక విధంగా మమ్మలను బెదిరిస్తున్నారని వాపోయారు. సుమారు పది సెంట్లు స్థలంలో మట్టి వేశారని దానిని తొలగించాలని పలుమార్లు వారిని వేడుకున్నప్పటికీ అది తమ స్థలం అని మీకు అక్కడ ఏ హక్కులు ఉన్నాయని బెదిరించారని తెలిపారు. ఎఫ్ లైన్ సర్వేకు అప్లై చేయగా కొలతలకు వచ్చే అధికారులను బెదిరించడంతో వారు వెని తిరిగారని తెలిపారు. జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్లకు స్పందనలో ఫిర్యాదు చేశామని తెలిపారు. నిరంతరం బెదిరించడమే కాకుండా కళాశాలలోని హాస్టల్ వ్యర్థాలని తమ పొలంలోకి వస్తున్నాయని నిరంతరం మురుగు నీటితో ఉండడంతో ఆ పొలాన్ని చేసేందుకు ఏ ఒక్కరూ ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అది మా స్థలం ఇక్కడ ఏమైనా చేసుకుంటాం మీరు ఎవరు మాకు అడిగేది అని వారు చెప్పడంతో వృద్ధ దంపతుల మేమేం చేయగలమని మా కుమారుడు కూడా ఇక్కడ అందుబాటులో లేరని దీంతో పొలం పని చేయలేక వారు భయపెట్టడంతో ఏ ఒక్కరూ పొలం సాగు చేసేందుకు రాకపోవ డంతో అలా ఖాళీగా ఉండి పోయిందని ఆవేదన చెందారు. స్పంద నలో ఇచ్చిన ఫిర్యాదుతో ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అధికారులు జిల్లా సర్వే ఇన్స్పెక్టర్ స్థానిక సర్వేర్లు శుక్రవారం స్థలా న్ని పరిశీలించి సబ్ డివిజన్ లేనందున చుట్టూ ఉన్న పొలా లను సర్వే చేశారు అని తెలిపారు.

## చేగూరు 220కేవీ ట్రాన్స్‌కో ఉపకేంద్రంలో రూ.8 లక్షల విలువైన పరికరాల చోరీ



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 5** నందిగామ మండలం చేగూరు శివారులోని మోడంకుంట వద్ద ఉన్న 220 కేవీ ట్రాన్స్‌కో విద్యుత్ ఉపకేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్ప డ్డారు. ఉపకేం ద్రంలో ఉన్న విద్యుత్ పరికరాలను అపహ రించగా, వాటి విలు వ సుమారు రూ.8 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఉపకేంద్ర సిబ్బంది తనిఖీల సందర్భంగా చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. ఘటనపై ట్రాన్స్‌కో అధికారులు పూర్తి వివరాలు సేకరిస్తూ, పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, చోరీకి గురైన పరికరాల వివరాలను నమోదు చేస్తున్నారు. కేసు నమోదు అనంతరం పోలీసులు దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిసింది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం పార్కు శుభ్రం చేసిన స్థానికులు





**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 5** నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ వాసవిల్లి అవుట్ రాధాకృష్ణ పార్కులోజూన్ 5వ తేదీని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలు కంగారు కిడ్స్ పాఠశాల సిబ్బంది పాల్గొని పార్కులోని చెత్తను తొలగించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని మనమందరము చెట్లు నాటాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ పార్క్ వద్ద క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టమని తెలిపారు . మనము చెట్లను కాపాడితే అవి మనకు కావలసిన గాలి మంచి వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు అనవసరంగా చెట్లను నరికి వేయొద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాసు వరగాని వాసవి కాలనీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ కాలనీ ప్రధాన కార్యదర్శి శివ పుచ్చకాయల తదితర కాలనీవాసులు కంగారు కిడ్స్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల హక్కులను కాపాడుదాం..

దళిత క్రైస్తవుల కోసం పోరాడే నాయకుడు

కేవలం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాత్రమే...



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 5 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దళిత క్రైస్తవులు పోరాటానికి సిద్ధం కండి, సంగారెడ్డి పట్టణంలో దళిత క్రైస్తవుల సభకై పద్మశ్రీ మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన సంగారెడ్డి నియోజకవర్గ పాస్టర్ అసోసియేషన్ , నాయకులు డి సురేష్ , డాక్టర్ మధు, తదితర పాస్టర్లు, క్రిస్టియన్ ఫోరం సభ్యులు శ్రీ పద్మ శ్రీ మందకృష్ణ ను కలిశారు. ఈ విషయాన్ని మైసగళ్ల బుచ్చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో మొక్కలు నాటిన రాజేశ్వరరావు దేశ్ పాండే.





**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 5 సంగారెడ్డి తెలుగు జ్యోతి రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన పిలుపుమేరకు,, అమ్మ పేరుతో ఒక మొక్క, కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే, వాళ్లతో పాటు బిజెపి నాయ కులు మండల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. రాజేశ్వరరావు దేశ్పాండే మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ జరగాలంటే ప్రతి ఒక్కరం బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపును అందరం ఆచరించి ఇంటికి ఒక మొక్క చొప్పున బాధ్యతగా మొక్కలు పెంచాలని చెట్ల వల్ల ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందన్నారు.

## అందోల్ నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం.

సమావేశానికి అధ్యక్షత వహించిన అందోల్

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. సభ్యత్వ నమోదు

కోఆర్డినేటర్ పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ పాల్గొన్నారు




**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 5 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా ,ఆందోల్ నియోజకవర్గస్థాయి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం వట్పల్లిలో జరగగా ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. అందోల్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ ఇంచార్జ పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సభ్యత్వ నమోదులో ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తను అందులో భాగం పంచుకునేలా చూడాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమావేశంలో, బిఆర్ఎస్ జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయి నాయకులు వివిధ మండలాల ముఖ్య నాయకులు ,పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జర్నలిస్టుల క్రికెట్ పోటీలు..

### 10 జట్లతో విలేకర్ల క్రికెట్ టోర్నమెంట్.. ఫిక్చర్స్ ఖరారు

### క్రీడా స్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం: డీసీపీ సంజీవ్






**తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి మే5:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పత్రికా విలేకర్ల క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన జట్ల ఫిక్చర్స్, మ్యాచ్ షెడ్యూల్ ఖరారు కార్యక్రమం శు క్రవారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని మినీ హాల్‌లో జరిగింది. సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు చెందిన రిపోర్టర్లు, జట్ల కెప్టెన్లు, ప్రతినిధులు హాజరయ్యారు.పత్రికా విలేకర్లలో క్రీడా స్ఫూర్తి, పరస్పర స్నేహభావం, ఐక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే 10 జట్లకు డ్రా నిర్వహించి మ్యాచ్‌ల ఫిక్చర్స్‌ను ఖరారు చేశారు. పోటీలను నాకౌట్ పద్ధతిలో నిర్వహించనున్న నేపథ్యంలో కొన్ని జట్లకు బైలు కూడా కేటాయించారు. సమావేశంలో జట్ల కూర్పు, ఆటగాళ్ల జాబితా, జెర్సీ మరియు లోయర్ సైజులు, డ్రెస్ కలర్స్, మ్యాచ్‌ల సమయాలు, గ్రౌండ్ ఏర్పాట్లు, అంపైరింగ్, పోటీల నిర్వహణకు సంబంధించిన సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే మ్యాచ్‌ల కోసం ఉపయోగించే బంతులు, ఆట నిబంధనలు, జట్ల సమన్వయం తదితర అంశాలపై మీడియా ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీసీపీ సంజీవ్ మాట్లాడుతూ, మీడియా ప్రతినిధులు మరియు పోలీసు శాఖ మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్ దోహదపడుతుందని అన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం, స్నేహపూర్వక సంబంధాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని, జర్నలిస్టులందరూ చురుకుగా పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 8న మియాపూర్ మెట్రో నందు జరిగే సి ఎం సభను జయప్రదం చేయాలి..





**తెలుగుజ్యోతి, మియాపూర్ మే 5:** తెలంగాణను కేవలం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా కాకుండా,ప్రపంచం వైపు చూసే రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే దూరదృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఫ్యూచర్ సిటీ,రేడియల్ రోడ్లు,రహదారి విస్తరణ పనుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జూన్ 8వ తేదీన శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి శ్రీకారం చుట్టేవిదంగా మియాపూర్ మెట్రో నందు నిర్వహిస్తున్న భారీ బహిరంగసభ వేదిక ఏర్పాట్లను డిసిసి అధ్యక్షులు చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి ,మేడ్చల్ డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ,కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ,కుత్బులాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పరిశీలించారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృక్పథం అభివృద్ధి ఫలాలు తెలంగాణలోని ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి చేరేలా చేయడమే వారి లక్ష్యం" అనే భావనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని,మౌలికసదుపాయాలు,పెట్టుబడులు,విద్య,వైద్యం,పారిశ్రామికీకరణ,సాగునీరు, సంక్షేమ రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు..ఈ సందర్భంగా శేరిలింగంపల్లి అభివృద్ధి పనులకోసం విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి , మంత్రుల సభను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజానీకానికి పిలుపునిచ్చారు..

### జడ్చర్ల సభలో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన భారీ సంఖ్యలో హాజరైన

## నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు







**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 5** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్చర్లలో నిర్వహించిన భారీ బహిరంగ సభ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సభకు షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల నుంచి వందలాది మంది కార్యకర్తలు సభకు హాజరై కాంగ్రెస్ పార్టీపై తమ విశ్వాసాన్ని చాటారు. ముఖ్యమంత్రి ప్రసంగానికి విశేష స్పందన లభించగా, సభ ప్రాంగణం కాంగ్రెస్ జెండాలతో కళకళలాడింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజా ప్రభుత్వం ముందంజలో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తూర్, మున్సిపాలిటీ నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే. సుదర్శన్ గౌడ్, ఎల్లారం శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, నందిగామ మండలానికి చెందిన సర్పంచులు కొమ్ము కృష్ణ, అశోక్, బుగ్గ సాలయ్య, గబ్రు చౌహాన్, మంకాల శ్రీశైలం, గోవింద్ గౌడ్, చేగుర్ సింగిల్ విండో చైర్మన్ పద్మారావు, షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరూర్ సతీష్, చేగురు ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, వెంకమ్మగూడ ఉపసర్పంచ్ వడ్డీ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల్ మాజీ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ సర్పంచులు వీరేందర్ గౌడ్, కావలి కృష్ణ, నర్సప్పగూడ మాజీ ఉప సర్పంచ్ నీరటి రవీందర్, బండోనీగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల సాములయ్య, చేగుర్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బుగ్గ నరసింహ, చేగుర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంజన్ గౌడ్, చించెట్టి కృష్ణయ్య గౌడ్, యం భాస్కర్ గౌడ్, యం యాదగిరి గౌడ్, పబ్బే శ్రీశైలం, రవితేజ, ప్రవీణ్, యం దేవేందర్ గౌడ్, అనిల్, తర్య నాయక్, బండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభకు బయలుదేరిన కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 5** జడ్చర్లలో నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడ ఎల్లారం శేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో గ్రామానికి చెందిన మహిళా సంఘాలు, గ్రూపు మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఉత్సాహంగా తరలివచ్చి బస్సులో వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్బి పల్లి గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ నెంబర్ లింగారం సురేష్ గౌడ్,
అంబాటి నందు, బాల్రాజ్, అడ్వకేట్ బుడుగు విజయ్ కుమార్, సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఉప సర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈదులపల్లి - మోత్కులగూడలో వెలుగుల పండుగ




ఈదులపల్లి - మోత్కులగూడలో వెలుగుల పండుగ

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేతుల మీదుగా హైమాస్ట్ లైట్ల ప్రారంభం

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన మూడు హైమాస్ట్‌లకు గ్రామస్తుల హర్షం

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 5** నందిగామ మండలంలోని ఈదులపల్లి, మోత్కులగూడ గ్రామాలు గురువారం సాయంత్రం కొత్త వెలుగులతో కళకళలాడాయి. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గ్రామ ప్రజల సమక్షంలో ప్రారంభించారు. ఈదుల పల్లి గ్రామంలో రెండు, మోత్కులగూడ గ్రామంలో ఒక హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించి గ్రామాల అభివృద్ధిపై తన నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు నిరంతరం సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామాల్లో భద్రత, రాత్రివేళ రాకపోకలు మరింత సౌకర్యవంతంగా ఉండేలా హైమాస్ట్ లైట్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, సొంత నిధులతో ఈ సౌకర్యాన్ని కల్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులకు ఈ లైట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులపల్లి సర్పంచ్ బంటారం సులోచన-గణేష్ గౌడ్, ఉపసర్పంచ్ శేఖర్-సంధ్యారాణి, మోత్కులగూడ సర్పంచ్ లావణ్య-రమేష్, ఉపసర్పంచ్ నర్సిములు, వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, శ్రీనివాసులగూడ సర్పంచ్ కుమ్మరి పద్మమ్మ-కృష్ణయ్య, నాగులపల్లి సర్పంచ్ రాధిక-అశోక్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్




**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 5 సంగారెడ్డి ప్రతినిధి.** హైదరాబాదులోని తన్నీరు హరీష్ రావు సిద్దిపేట శాసనసభ్యులు శాసనసభ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రివర్యులు ను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ ఈ మధ్యనే టి హరీష్ రావు మాజీ మంత్రివర్యులు వారి జన్మదినం జరిగిన సందర్భంగా వారిని కలిసి శు భాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించి పూల గుచ్ఛం అందించారు. వారితోపాటు సదాశివపేట మున్సిపల్ కౌన్సిలర్ సాతాను శ్రీశైలం, మాజీ కోఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యాసాగర్ రెడ్డి ,ఇంద్ర మోహన్ గౌడ్ ,చౌదరి ప్రకాష్ ,శమీ, బి ఆర్ ఎస్ నాయకులు మనీష్, బరాడి శివ ,అర్జున్ గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం సంగారెడ్డి పట్టణానికి చెందిన ఎంఎ హకీమ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ వాళ్ళతో వచ్చినా, బి ఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కలిశారు.

# అమ్మ పేరుతో మొక్క నాటిన బిజెపి నాయకులు




**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 5** నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట్ బండారి లేఔట్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు 12 సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవాల లో భాగంగా ఏక్ పెడ్ మా కే నామ్ మొక్క అమ్మ పేరుతో మొక్క కార్యక్రమంలో భాగంగా నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ , ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బాచుపల్లి బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో నిజాంపేట సర్కిల్లోని రాజధాని స్కూలు సమీపంలో గల పార్క్ లో, ప్రగతి నగర్ పార్కులలో మొక్కలు నాటడం జరిగింది . ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొల్లి మాధవి పాల్గొని మొక్కలు నాటడం జరి గింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు, సీనియర్ నాయకురాలు శిల్పా రెడ్డి , బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, రాష్ట్ర జిల్లా నాయకులైన సుమన్ రావు, కళ్యాణ్ చక్రవర్తి, రచ్చ చక్రధర్, పాండు, కిషన్, జోసఫ్ ,కాశి, సంతోష్,ఉదయ్, భూపాల్ , ప్రహ్లాద్ , ప్రగతి నగర్ డివిజన్ కార్యదర్శి వేణుమాధవ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మోక్ష శ్రీ సోషల్ మీడియా కన్వీనర్ వెంకట్ యువమోర్చా నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ ముద్దుబిడ్డ ఎనుముల కొండల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

తెలిపిన కొత్తూరు మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 5** కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తూరు, నందిగామ మండల మాజీ ఎంపీపీ యం. శివశంకర్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కొండల్ రెడ్డి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో ముందుంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఆయనకు ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శివశంకర్ గౌడ్ ఆకాంక్షించారు.

## అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో పాల్గొన్న కూన వేణు.



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 5 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణానికి చెందిన,(యు వజన (సంఘాల రాష్ట్ర అధ్యక్షులు) కూన వేణు ను ఈరోజు అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి ఆయనను ఆహ్వానించి ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. వారు మాట్లా డుతూ అంతర్జాతీయ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి నన్ను ఆహ్వా నించి నాతో మాట్లాడించి నాకు సన్మానించి జ్ఞాపకం అందజేసినందుకు నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞ తలు తెలియజేశారు.

## ప్రజల భద్రతే లక్ష్యం.. ఎన్ హెచ్ 65 పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ.



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 5 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి నుంచి పటాన్చెరు వరకు జాతీయ రహదారి 65 పై కొనసాగుతున్న రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా పనులు త్వరగా చేపట్టాలని, నాణ్యత లోపించకూడదని తెలియజేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు పూర్తి చేయాలన్నారు.

## 65అభివృద్ధి అంటే రోడ్లు బిల్డింగ్‌లు మాత్రమే కాదు, ప్రజలకు ఉపాధి కల్పించడమే నిజమైన అభివృద్ధి:

మాజీ మంత్రి హరీశ్ రావు

**సిద్దిపేట :** సిద్దిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్వితీయ ఎంటర్‌ప్రైజెస్ దుస్తుల తయారీ పరిశ్రమను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేవలం నాలుగు రోడ్లు,బిల్డింగ్‌లు, కాలేజీలు, గుళ్లు కట్టడం లేదా కొమటిచెరువు గట్టును అభివృద్ధి చేయడం మాత్రమే నిజమైన అభివృద్ధి కాదని, ప్రజలకు ఉపాధి కల్పించి, వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేయడమే అసలైన అభివృద్ధి అని స్పష్టం చేశారు. ఒక ప్రజాప్రతినిధిగా సిద్దిపేట మహిళలకు, గృహిణులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలనే తన కల టెక్ లైన్ మరియు అద్వితీయ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిజమవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల యూనిఫామ్స్ ఆర్డర్లతో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ, ఒక మహిళగా అద్భుతంగా రాణిస్తున్న టెక్ లైన్ అధినేత్రి భువనేశ్వరి కృషిని హరీశ్ రావు అభినందించారు.

# అడ్డగోలు ధరలతో ప్రజలపై భారీ భారం మార్కెట్ విలువల పెంపుపై ఆగ్రహం

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.**

**పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్.**



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 5 సంగారెడ్డి ప్రతినిధి.** రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను అమాంతం పెంచి ప్రజలపై భారీ ఆర్థిక భారం మోపుతుందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సి జి ఆర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని భూములు మార్కెట్ విలువలను 25 శాతం నుంచి 100% వరకు పెంచడం దారుణమని మండిపడ్డారు. గత సంవత్సరాల్లో ఎన్నడలేని విధంగా ఒక్కసారిగా ఇంత భారీ పెంపు చేపట్టడం ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమేనని పేర్కొన్నారు. పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ తెలుగు జ్యోతి రిపోర్టర్ తో మాట్లాడుతూ భూముల కొనుగోలు, విక్రయాలతో పాటు రిజిస్ట్రేషన్ లపై కూడా అదనపు భారం పడుతుందని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం మరింత కష్టతరంగా మారుతుందని, రైతులు భూములు కొనుగోళ్ల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం కొత్త బారాలు మోపడం సమంజసం కాదని పేర్కొన్నారు. భూముల మార్కెట్ విలువ పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వినుకొండ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

**హైదరాబాద్ :** వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఫేక్ జీవోల వ్యవహారంలో గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఆయన తమిళనాడులోని కాంచీపురంలో తలదాచుకున్నట్లు అందిన పక్కా సమాచారంతో సైబరాబాద్ స్పెషల్ టీమ్ అక్కడికి చేరుకుని ఆయనను అదుపులోకి తీసుకుంది. అనంతరం హైదరాబాద్‌కు తరలించి, వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన కీలక నేత ఇలా పక్క రాష్ట్రంలో దొరకడం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన గండిపేట పరిధిలో దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు బొల్లా బ్రహ్మనాయుడు అండ్ గ్యాంగ్ స్కెచ్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు , ల్యాండ్ డాక్యుమెంట్లను సృష్టించి ఈ ల్యాండ్ కబ్జాకు తెరలేపారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం ఈ 10 ఎకరాల భూమి విలువ దాదాపు రూ. 1,500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. ఇంత భారీ మొత్తంలో నకిలీ పత్రాలతో ల్యాండ్ గ్రాబింగ్‌కు పాల్పడటం సైబరాబాద్ పరిధిలోనే అతిపెద్ద భూకుంభకోణాలలో ఒకటిగా నిలిచిందిగండిపేట భూమికి సంబంధించిన నకిలీ దస్తావేజుల వ్యవహారంపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణలోనే బొల్లా బ్రహ్మనాయుడు ప్రధాన సూత్రధారి అని తేలడంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు తన కోసం వెతుకుతున్నారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యారు. అయితే సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆయనను కాంచీపురంలో ట్రేస్ అవుట్ చేసి అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలపై వరుసగా కేసులు నమోదవుతున్న తరుణంలో, ఇప్పుడు తెలంగాణలో కూడా కబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ కావడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. వినుకొండ నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న బ్రహ్మనాయుడు.. హైదరాబాద్‌లో ఇంతటి భారీ ల్యాండ్ స్కామ్‌కు పాల్పడ్డారనే వార్త వినుకొండ స్థానిక పాలిటిక్స్‌ను కూడా షేక్ చేస్తోంది. ఈ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో సైబరాబాద్ పోలీసులు విచారణను వేగవంతం చేశారు.

## సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలి

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్ లేఖ**

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసారు. సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలని కోరారు. సింగరేణి సంస్థ ప్రకటించిన నిల్వలనుంచి సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు ఎలా మాయమైంది ? తాజాగా 1600 కోట్ల బొగ్గును రేవంత్ రెడ్డి మాయం చేశారు. స్టాక్ యార్డుల్లో ఉండాల్సిన బొగ్గును అప్పనంగా అమ్ముకున్నారు. 1600 కోట్ల విలువ చేసే బొగ్గు ఏమైందో వెంటనే తేల్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి వరుస కుంభకోణాలకు కేరాఫ్ గా మారింది. నైని కుంభకోణం నుంచి మొదలుకొని? వందల అక్రమాల విషయంలో కేంద్రం నుంచి స్పందన లేదు. నిలువలు తనిఖీ చేసే బొగ్గు గనుల శాఖ కానీ?కాగ్ అధికారులు కానీ ఇప్పటిదాకా ఎందుకు తనిఖీలు చేపట్టలేదు. ఈ అంశాన్ని మా పార్టీ లేవనెత్తినా కేంద్రం నుంచి స్పందన లేదు. సింగరేణి బొగ్గు.. తెలంగాణ ప్రజల ఆస్తి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సింగరేణిని మనుగడనే దెబ్బతీస్తున్నాయి. కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డి మిలాఖాత్ లేకుంటే వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఒక అఖిల పక్షాన్ని ఆయా గనుల వద్దకు పంపాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాని లేఖలో పేర్కొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. "ప్రకృతి మనకు జీవనాధారం, స్ఫూర్తి, భవిష్యత్తుకు మార్గదర్శకం. నేడు వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి" అని ఒక సందేశంలో పేర్కొన్నారు. ఒక మొక్క నాటడం, నీటిని ఆదా చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం వంటి చిన్నచిన్న చర్యలే రేపటి తరాలకు సురక్షితమైన, స్వచ్ఛమైన భూమిని అందించగలవని పేర్కొన్నారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించేందుకు విద్యుత్ వాహన వినియోగం, గ్రీన్ ఎనర్జీ దిశగా సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం, అర్బన్ పార్కులు, చెరువుల పునరుద్ధరణతో హైదరాబాద్ నగరాన్ని నెట్-జీరో సిటీగా మార్చే లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్టు పేర్కొన్నారు


# రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు.**

**జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విధ్యను అందించాలని టీయూడబ్ల్యూజే -ఐజేయూ జిల్లా యూనిట్ అభ్యర్థన.హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు.**

**కలెక్టర్,డీఈఓ లకు ధన్యవాదాలు:జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా.**





PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER
RANGA REDDY DISTRICT
Present: S. V[illegible], M.A., B.Ed.,

Proc. Rc. No. Spl/DEO-RR/2026 Date: 05-06-2026

Sub: School Education – Ranga[illegible] – Providing fee concession to the children of Working Journalists [illegible] in Private Unaided Schools – Orders issued for the academic year 2026-27– Reg.

Ref: Representation dated 04-06-2026 received from the Telangana State Union of Working Journalists, Rangareddy District Unit.

***

The Telangana State Union of Working Journalists, Rangareddy District Unit, in the reference cited, has submitted a representation requesting continuation of fee concession to the children of working journalists studying in Private Unaided Schools for the academic year 2026-27.

In this regard, it is informed that, as per the existing Government guidelines, working journalists are eligible for concession of up to 50% in school tuition fees for their children. The same shall be extended for the academic year 2026-27 also.

Accordingly, all the Private Unaided Schools functioning in Rangareddy District are hereby instructed to provide fee concession up to 50% to the children of working journalists serving in any part of Rangareddy District, subject to verification of valid accreditation cards issued by the Government of Telangana.

Further, all the Mandal Educational Officers are instructed to communicate these orders to all Private Unaided Schools under their jurisdiction and ensure strict implementation of the same.

District Educational Officer
RANGA REDDY DIST.

To:
All the Private Unaided Schools functioning in Rangareddy [illegible] Mandal Educational Officers concerned.

Copy to:
- All Mandal Educational Officers in the District.
- Telangana State Union of Working Journalists, Rangareddy District Unit.

**తెలుగుజ్యోతి, హైదరాబాద్ మే 5:** రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఏలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం గురువారం నాడు తీసుకెళ్లటంతో ఈ మేరకు జిల్లా విద్యాధికారి శుక్రవారం నాడు ఉత్తర్వులు ఇచ్చారు.ఉత్తర్వు కాపీలను డి ఈ ఓ వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా కు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి గారికి,అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి గారికి,డి ఈ ఓ వెంకటేశ్వర్లు గార్లకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా ధన్యవాదాలు తెలిపారు.ఈ ఆదేశాలు అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.ఈ మేరకు ఆయా మండలాల ఎంఈఓ లకు కుడా సూచిస్తామని, ఉత్తర్వు కాపీలను పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకు లు మారాటీ రవి, జర్నలిస్ట్ నేతలు కరుణాకర్, భాస్కర్ ,భార్గవ్, శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొన్నారు.

# షాద్నగర్ లో హాల్ విద్యార్థుల భద్రతే లక్ష్యం.. స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు చేస్తున్న ఎంవీఐ స్వప్న







**తెలుగ జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జూన్ 5** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ షాద్‌నగర్ పరిధిలోని ప్రైవేటు విద్యాసంస్థల బస్సులపై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వప్న ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులను రవాణా చేసే ప్రతి వాహనం భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు.తనిఖీల సందర్భంగా బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, బ్రేకింగ్ వ్యవస్థ, టైర్ల స్థితి, అత్యవసర ద్వారాలు, అగ్నిమాపక పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌తో పాటు ఇతర భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల ప్రాణాలతో ముడిపడి ఉన్న విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన రవాణా భద్రతా నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, బస్సుల నిర్వహణలో నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. చిన్నపాటి లోపాలు కూడా పెద్ద ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని హెచ్చరిం చారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణమే తమ ప్రధాన లక్ష్యమని, ఫిట్‌నెస్ లేని లేదా నిబంధనలు ఉల్లంఘించే స్కూల్ బస్సు లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ స్వప్న స్పష్టం చేశారు. ఈ తనిఖీలతో తల్లిదండ్రుల్లో భరోసా పెరిగిందని, విద్యార్థుల భద్రత కోసం ఇలాం టి చర్యలు కొనసాగుతాయని అధికా రులు తెలిపారు.

# అమీన్పూర్‌లో మురుగు నీటి ప్రవాహం.. పట్టించుకోని అధికారులపై స్థానికుల ఆగ్రహం





**పటాన్చెరు , జూన్ 5: తెలుగు జ్యోతి** అమీన్పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రధాన రహదారిపై మురుగు నీరు ఏరులై పారుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, సంబంధిత ప్రాంతంలో మురుగు నీరు నిరంతరం రోడ్డుపైకి వచ్చి ప్రవహిస్తుండగా, అధికారులు తాత్కాలిక చర్యలు మాత్రమే చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించినట్లు చెప్పినా కొద్ది రోజులకే మళ్లీ అదే పరిస్థితి నెలకొంటోందని వారు చెబుతున్నారు. ప్రత్యేకంగా ఈ మార్గం పక్కనే ఒక ప్రైవేట్ పాఠశాల, కొద్దిదూరంలో ప్రభుత్వ పాఠశాల ఉండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా నరేంద్ర కాలనీ, నవ్య నగర్ ప్రాంతాలతో పాటు లింగంపల్లి వైపు వెళ్లే వాహనదారులకు ఇది ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజూ వందలాది మంది ఈ మార్గాన్ని వినియో గిస్తున్నారు. రోడ్డుపై వరదలా పారుతున్న మురుగు నీటితో దుర్వాసన వ్యాపించడంతో పాటు దోమల బెడద పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసే సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారి రహదారిపై ప్రయాణించడం కష్టసాధ్యంగా మారుతుందని చెబుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ మురుగు నీటి సమస్యపై ఉన్నతాధి కారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు.

## బిజినెస్

### భారత్‌లో కొత్త టాక్సీ సర్వీస్ - ప్రత్యేకతలివే!




వియత్నాంకు చెందిన మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్.. గ్రీన్ ఎస్‌ఎమ్, భారతదేశంలో గ్రీన్ ఎస్‌ఎమ్ లిమో టాక్సీ సర్వీస్‌ను అధికారికంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సర్వీస్ కేవలం ఢిల్లీలో మాత్రమే అందుబాటులో ఉంది. తరువాత దశలవారీగా దేశం మొత్తం విస్తరించనుంది. గ్రీన్ ఎస్‌ఎమ్ కంపెనీ తన సేవలను వియత్నాం దేశంలో మాత్రమే కాకుండా.. లావోస్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాలలో కూడా విస్తరించింది. ఇప్పుడు భారతదేశంలో అడుగుపెట్టింది. సురక్షితమైన, నమ్మకమైన, అధిక నాణ్యత గల మొబిలిటీ ఎంపికను అందించడంతో పాటు.. డ్రైవర్లకు స్థానిక ఉపాధి అవకాశాలను కూడా కల్పించడమే తమ లక్ష్యమని కంపెనీ చెబుతోంది. గ్రీన్ ఎస్‌ఎమ్ లిమో అనేది.. ప్రయాణీకుల రవాణా కోసం అభివృద్ధి చేసిన ఏడు సీట్ల ఎలక్ట్రిక్ కారు. ఈ కార్లలో ప్రయాణికుల కోసం త్రాగునీరు, వెట్ టిష్యూలు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల భద్రత కోసం సంస్థ.. తమ వాహనాలలో 'సెక్యూర్–టు–సేఫ్' భద్రతా వ్యవస్థను అమర్చినట్లు వెల్లడించింది. గ్రీన్ ఎస్‌ఎమ్ లిమోలో కెమెరాలు, ఏఐ బేస్డ్ ఫీచర్స్ మాత్రమే కాకుండా.. డ్రైవర్లు, ప్రయాణీకులిద్దరి కోసం ఎమర్జెన్సీ సపోర్ట్ బటన్స్ ఉంటాయి. కాగా.. కంపెనీ తమ డ్రైవర్లకు ఎలక్ట్రిక్ వాహన నిర్వహణ, రహదారి భద్రత, కస్టమర్ సర్వీస్‌లో శిక్షణ ఇస్తామని కూడా పేర్కొంది. భారతదేశంలోని వినియోగదారులు యాప్ స్టోర్, గూగుల్ ప్లే రెండింటిలోనూ లభించే గ్రీన్ ఎస్‌ఎమ్ యాప్ ద్వారా గ్రీన్ ఎస్‌ఎమ్ లిమో రైడ్‌ను బుక్ చేసుకోవచ్చు.

### రూ.6,000 కోట్ల డీల్

### ఐనాక్స్ క్లీన్ చేతికి వేనా ఎనర్జీ


**న్యూఢిల్లీ:** ప్రయివేట్ రంగ కంపెనీ ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ తాజాగా వేనా ఎనర్జీ ఇండియా కొనుగోలుకి ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా 6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను సొంతం చేసుకోనుంది. సంబంధిత వర్గాల అంచనా ప్రకారం ఒప్పందం విలువ రూ. 6,000 కోట్లుకాగా.. వేనా ప్రస్తుతం 1.2 గిగావాట్ల నిర్వహణలోని ఇంధన



ఆస్తులతోపాటు.. త్వరలో ప్రారంభంకానున్న చివరి దశ అభివృద్ధిలోని 1.8 గిగావాట్ల ప్రాజెక్టులను కలిగి ఉంది. వీటికి జతగా మరో 3 గిగావాట్ల అభివృద్ధి దశ ప్రాజెక్టులు సైతం ఉన్నట్లు ఐనాక్స్ క్లీన్ వెల్లడించింది. అంతేకాకుండా విద్యుత్ కొనుగోలుకి సోలార్ ఎస్ఈసీఐ, గుజరాత్ ఉర్జా వికాస్ నిగమ్ తదితర వా ణిజ్య, పారిశ్రామిక క్లయింట్లుసహా.. ప్రభుత్వ రంగ పంపిణీ సంస్థలతో ఒప్పందాలను కలిగి ఉంది.

# స్టాక్ మార్కెట్ల చరిత్రలో మరో భారీ స్కాం..

## రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో రూ 15 లక్షల కోట్ల మోసం!




**ముంబై/బెంగళూరు :** బంగారం శుద్ధి, ఆభరణాల మార్కెట్‌లో దిగ్గజంగా పేరొందిన బెంగళూరుకు చెందిన రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. భారీ కుంభకోణానికి పాల్పడిందని క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఆరోపిస్తున్నది. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన బడా కంపెనీల్లో ఒకటిగా వెలుగొందుతున్న ఈ సంస్థలో ఏకంగా రూ.15.15 లక్షల కోట్ల ఆర్థిక అవకతవకలు ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి. కాగా, సెబీ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ఈ స్కామ్.. నిజమేనని తేలితే భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలో చోటుచేసుకున్న భారీ మోసాల్లో ఇది కూడా ఒకటి అవుతుంది.

**ఇదీ సంగతి..**

2024 మార్చిలో సెబీకి ఓ వాటాదారుడి నుంచి ఫిర్యాదు అందింది. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ నుంచి గత కొన్నేండ్లుగా తప్పుడు ఆదాయ ప్రకటనలు వస్తున్నాయన్నది దాని సారాంశం. ఈ క్రమంలోనే సెబీ ఈ వ్యవహారంపై ప్రత్యేకంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆడిటింగ్‌లను నిర్వహించింది. ఇందులో భాగంగానే బుధవారం ఇందుకు సంబంధించి 109 పేజీల మధ్యంతర ఉత్తర్వును జారీ చేసింది. అందులో 2020–21 నుంచి 2024–25 మధ్య సంస్థ ప్రకటించిన ఆర్థిక వివరాలకు, వాస్తవ గణాంకాలకు భారీగా తేడాలున్నట్టు పేర్కొన్నది. కంపెనీ చూపిన ఏకీకృత ఆదాయాల్లో 97–99 శాతం విదేశాల నుంచే వచ్చినట్టున్నది. ఈ నేపథ్యంలోనే స్విట్జర్లాండ్‌లోని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అనుబంధ సంస్థ వాల్కంబీ పేరును ప్రస్తావించింది. అయితే ఆడిటర్లు ఈ సంస్థ ఆదాయం రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చెప్పినట్టుగా లేదని గుర్తించారని సెబీ స్పష్టం చేసింది. ఇక 2020–21, 2024–25 మధ్య రూ.15.18 లక్షల కోట్ల ఏకీకృత ఆదాయాన్ని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రకటించింది. ఇందులో రూ.15,15,385 కోట్లు (99.8 శాతం) వాల్కంబీ వంటి విదేశీ అనుబంధ సంస్థల నుంచే పొందినట్టు పేర్కొన్నది. కానీ సెబీ దర్యాప్తులో అది అవాస్తవం అని తేలింది. ఇదిలావుంటే రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చైర్మన్, ఎండీ రాజేశ్ మెహెతా.. సెబీ రిజిస్టర్డ్ బ్రోకరైన అఫ్లూయెన్స్ షేర్స్ అండ్ స్టాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జరిపిన లావాదేవీలూ ఉత్తవేనని తెలుస్తున్నది. అఫ్లూయెన్స్ ద్వారా మెహెతా.. రూ.11,487 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను అమ్మారని, అలాగే రూ.11,488 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను కొన్నారని చూపించారు. అయితే ఈ క్రయవిక్రయాలను అఫ్లూయెన్స్ ఖండించింది. సెబీ దర్యాప్తు అధికారులకు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అసలు తమ కస్టమరే కాదని అఫ్లూయెన్స్ తెలిపింది. కాగా, ఈ దర్యాప్తులో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ తమకు పూర్తిస్థాయిలో సహకరించడం లేదని సెబీ అంటున్నది. కస్టమర్ల పూర్తి రికార్డులు, వ్యాపారుల వివరాలు, అనుబంధ సంస్థల ఆర్థిక స్టేట్‌మెంట్ల వంటి కీలక డాక్యుమెంట్లను ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నది. మరోవైపు సెక్యూరిటీ మార్కెట్లలో లావాదేవీలకు మెహెతాను అనుమతించవద్దని సెబీ ఆదేశించింది. అలాగే తమ దర్యాప్తునకు సహకరించాలని, కోరిన పత్రాలను అందజేయాలని కూడా సూచించింది.

రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కుంభకోణం ఆరోపణలతో గురువారం ట్రేడింగ్‌లో ఆ సంస్థ షేర్లు భారీగా నష్టపోయాయి. మదుపర్లు ఒక్కసారిగా అమ్మకాలకు దిగడంతో ఏకంగా 5 శాతం క్షీణించి లోయర్ సర్క్యూట్ లిమిట్‌ను తాకాయి. మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో 4.99 శాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్ఈలో రూ.104.65 వద్ద, ఎన్ఎస్ఈలో రూ.103.92 వద్ద ముగిశాయి. దీంతో సంస్థ మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.162.38 కోట్లు ఆవిరైపోయి రూ.3,089.90 కోట్లకు పరిమితమైంది. మరోవైపు ఈ దెబ్బకు ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం, దేశీయ అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ షేర్లూ పడిపోయాయి. ఈ ఏడాది మార్చినాటికి రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో ఎల్ఐసీ వాటా 10.80 శాతంగా ఉన్నది. నిజానికి మూడేండ్ల క్రిందటి నుంచే విదేశీ సంస్థాగత మదుపర్లు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో వాటాలను తగ్గించుకుంటూపోతున్నారు. 2023 మార్చిలో 17.60 శాతంగా ఉంటే, 2026 మార్చిలో 14.26 శాతానికి వాటాలు తగ్గాయి. కానీ ఎల్ఐసీ మాత్రం అలాగే ఉంచుతూ వస్తున్నది. నష్టాలు వాటిల్లుతున్నా ఉపసంహరణలకు మాత్రం వెళ్లకపోవడం గమనార్హం. ఈ ఏడాది ఆరంభంలో కంపెనీలో ఎల్ఐసీ వాటా విలువ రూ.637 కోట్లుగా ఉంటే.. ఇప్పుడది దాదాపు రూ.347 కోట్లే మరి. ఈ క్రమంలోనే గురువారం కంపెనీ షేర్ వాల్యూ ఎన్ఎస్ఈలో 0.84 శాతం తగ్గి రూ.399.50 వద్ద నిలిచింది. బీఎస్ఈలో 0.97 శాతం నష్టంతో రూ.398. 50గా ఉన్నది.

**ఎవరీ రాజేశ్ మెహెతా..?**

రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న రాజేశ్ మెహెతా 1964, జూన్ 20న బెంగళూరులో జన్మించారు. చిన్నతనం నుంచే తండ్రి నగల వ్యాపారంపై ఆసక్తి పెంచుకున్న మెహెతా.. పెద్దయ్యాక ఆ దిశగానే అడుగులు వేశారు. సోదరుడు ప్రశాంత్‌తో కలిసి రూ.1,200 రుణంతో ఓ వెండి నగల సంస్థను ప్రారంభించారు. తొలుత దక్షిణ భారతంలో విస్తరించి, ఆ తర్వాత గుజరాత్, ముంబై వంటి మార్కెట్లలోకీ ప్రవేశించారు. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫైనర్లుగా, ఆభరణాల ఎగుమతిదారులుగా ఎదిగారు. ఇక 1995లో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించింది. రూ.100 కోట్లకుపైగా నిధులను సమీకరించి.. రిఫైనింగ్, తయారీ, రిటైలింగ్ రంగాల్లో సంస్థ బలపడింది. 2015లో స్విట్జర్లాండ్‌కు చెందిన బంగారం, తదితర అతి విలువైన లోహాల రిఫైనరీ సంస్థ వాల్కంబీని రూ.3,831.6 కోట్ల (400 మిలియన్ డాలర్లు)కు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కొన్నది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లోనూ విస్తరించింది.

**తప్పు చేయలేదు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్**

సెబీ ఆరోపణలను రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ ఖండించింది. తాము ప్రకటించిన అన్ని ఆర్థిక వివరాలు సరైనవేనని, వాటిని ఎక్కువగా చూపలేదని స్పష్టం చేసింది. సమాచారం లోపం వల్లే సెబీకి కంపెనీకి మధ్య ఈ గందరగోళం నెలకొన్నదన్నది. అన్నింటిపైనా సెబీకి స్పష్టత ఇచ్చే పనిలోనే ఉన్నామన్న రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. కోరిన, కావాల్సిన డాక్యుమెంట్లను అందిస్తున్నామని వెల్లడించింది. ఓ ప్రముఖ జాతీయ వార్తా చానెల్‌తో కంపెనీ సీఎండీ రాజేశ్ మెహెతా మాట్లాడుతూ.. 'ఆదాయం, స్థూల లాభం విషయంలో సెబీ దర్యాప్తు అధికారులు తికమకపడ్డారు. రూ.15.15 లక్షల కోట్లు మేము పేర్కొన్న ఐదేండ్లలో ఆర్జించిన అసలు ఆదాయమే. అలాగే అఫ్లూయెన్స్‌తో జరిపిన లావాదేవీలూ నిజమే. ఈ సమాచారాన్ని సెబీకి అందజేశాం. కాబట్టి ఆర్థిక అవకతవకలకు అవకాశమే లేదు. సెబీకి ఉన్న అన్ని సందేహాలను తీర్చుతాం' అన్నారు.

# ఆసీస్‌పై సిరీస్ విజయం..

# పాక్ క్రికెటర్‌కు బంపరాఫర్!



ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్ విజయంతో పాకిస్తాన్ జట్టు జోష్‌లో ఉంది. అయితే సిరీస్ విజయంలో కీలకపాత్ర పోషించిన ఆ జట్టు ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్‌ను అదృష్టం తలుపుతట్టింది. ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభం కానున్న యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ (ఈటీపీఎల్) తొలి ఎడిషన్‌లో షాదాబ్ ఖాన్ పాల్గొనున్నట్లు తెలుస్తోంది. తద్వారా యూరోప్ టీ20 క్రికెట్ లీగ్‌లో ఆడనున్న తొలి పాక్ క్రికెటర్‌గా షాదాబ్ ఖాన్ నిలవనున్నాడు. ఇక ఈటీపీఎల్ టోర్నీలో షాదాబ్ ఖాన్ ఎడిన్‌బర్గ్ క్యాసిల్ రాకర్స్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కాగా ఈ ఎడిన్‌బర్గ్ క్యాసిల్ ఫ్రాంచైజీని మాజీ న్యూజిలాండ్ క్రికెటర్లు కైల్‌మిల్స్, నాథన్ మెక్‌కల్లమ్‌లు సొంతం చేసుకున్నారు. ఈ జట్టుకు మిచెల్ సాంట్నర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు. టామ్ బ్రూస్, టామ్ కరన్, జేజే స్మట్స్, ఆండ్రీ గౌస్‌తో కలిసి షాదాబ్ ఖాన్ ఆడనున్నాడు. కాగా ఎడిన్‌బర్గ్ మంచి ధరకే షాదాబ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. టీ20 క్రికెట్‌లో ఈ పాకిస్తాన్ క్రికెటర్‌కు మంచి డిమాండ్ ఉంది. పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లో (పీఎస్ఎల్) ఇస్లామాబాద్ యునైటెడ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న షాదాబ్ ఆ జట్టుకు మూడు పీఎస్ఎల్ టైటిల్స్ అందించడం విశేషం. పీఎస్ఎల్, బీబీఎల్, సీపీఎల్, బీపీఎల్, హండ్రెడ్ టోర్నీ కలిపి 350కి పైగా మ్యాచ్‌లాడిన షాదాబ్‌ఖాన్ 3,915 పరుగులు సాధించాడు. పాకిస్తాన్ తరఫున 124 టీ20ల్లో 1009 పరుగులు చేయడంతో పాటు 123 వికెట్లు పడగొట్టాడు. యూరోప్‌లో క్రికెట్‌ను ప్రోత్సహించే దిశగా స్కాట్లాండ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్‌లోని స్థానిక క్రికెటర్లకు అవకాశాలు ఇచ్చేందుకు యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ పేరిట కొత్త టోర్నీని తీసుకొచ్చింది. యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్‌కు బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ కో–ఓనర్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ లీగ్‌లో చాలా మంది మాజీ క్రికెటర్లు, ప్రస్తుత క్రికెటర్లు కలిపి ఆయా ఫ్రాంచైజీలను కొనుగోలు చేశారు. కైల్ మిల్స్, నాథన్ మెక్‌కల్లమ్ (ఎడిన్‌బర్గ్ క్యాసిల్), రాహుల్ ద్రవిడ్ (డబ్లిన్ గార్డియన్స్), గ్లెన్ మ్యాక్స్‌వెల్ (ఐరిష్ వోల్వ్స్), స్టీవ్ వా (ఆమ్‌స్టర్‌డామ్ ఫ్లేమ్స్), జాంటీ రోడ్స్, ఫాఫ్ డుప్లెసిస్, హెన్రిచ్ క్లాసెన్ (రోటర్‌డామ్ డాకర్స్)కు ఓనర్లుగా ఉన్నారు. ఈటీపీఎల్–2026 టోర్నీ ఆగస్టు–సెప్టెంబర్ నెలల్లో ఐర్లాండ్, స్కాట్లాండ్, నెదర్లాండ్స్ వేదికగా జరగనుంది.

### 34 ఎత్తుల్లోనే గుకేశ్‌ను ఓడించిన ప్రజ్ఞానంద




**ఓస్లో:** నార్వే చెస్ టోర్నీలో భారతీయ ప్లేయర్ ఆర్ ప్రజ్ఞానంద దూసుకెళ్తున్నాడు. ఆ టోర్నీలో ప్రస్తుతం అతను రెండో స్థానంలో నిలిచాడు. అయితే వరల్డ్ చాంపియన్, మరో భారత ఆటగాడు డీ గుకేశ్‌పై అద్భుతమైన విజయాన్ని ప్రజ్ఞానంద నమోదు చేశాడు. కీలకమైన మ్యాచ్‌లో కేవలం 34 ఎత్తుల్లోనే గుకేశ్‌ను మట్టికరిపించాడు. రెండు రో?జుల క్రితమే గుకేశ్ తన 20వ పుట్టిన రోజు జరుపుకున్నాడు. అయితే ఈ విక్టరీ ప్రజ్ఞానందకు ప్రతీకార విజయం అవుతుంది. ఈ టోర్నీలోనే నాలుగవ రౌండ్‌లో గుకేశ్ చేతిలో ప్రజ్ఞానంద ఓడిపోయారు. గుకేశ్‌పై గెలుపుతో టైటిల్ రేసుకు ప్రజ్ఞానంద చేరువయ్యారు. వరుసగా మూడు విక్టరీలతో మళ్లీ ఊపందుకున్నాడు. మూడు రోజుల క్రితం వెనుకబడ్డ నేను ఇప్పుడు టైటిల్ రేసులో ఉన్నట్లు ప్రజ్ఞానంద తెలిపారు. గత ఏడాది నార్వే చెస్ టోర్నీలో గుకేశ్, కార్ల్‌సన్ మధ్య తీవ్ర పోటీ ఉండే. అయితే ఈ ఏడాది కార్ల్‌సన్ పెద్దగా పర్ఫార్మ్ చేయలేకపోయాడు. గుకేశ్‌కు 8 పాయింట్లు ఉన్నాయి. పాయింట్ల పట్టికలో వెస్లే అగ్రస్థానంలో ఉన్నాడు. అతను 15.5 పాయింట్లతో దూసుకెళు ున్నాడు. ప్రజ్ఞానంద 15 పాయింట్లతో టైట్ ఫైట్ ఇస్తున్నాడు. ఇక మూడవ స్థానంలో 14.5 పాయింట్లతో అలిరెజా ఫిరౌజా ఉన్నారు.

## స్పోర్ట్స్

### శ్రీలంక జావెలిన్ త్రోయర్ రమేశ్ పథిరగే స్టన్నింగ్ షో



**రోమ్:** శ్రీలంక అథ్లెట్, జావెలిన్ త్రోయర్ రుమేశ్ పథిరగే స్టన్నింగ్ రికార్డు క్రియేట్ చేశాడు. రోమ్‌లో జరిగిన వాండా డైమండ్ లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అతను జావెలిన్‌ను 92.62 మీట్ల దూరం విసిరాడు. అయితే ఆసియా త్రోయర్లలో ఇప్పుడు రమేశ్ రెండో స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్, భారత త్రోయర్ నీరజ్ చోప్రా మధ్యలో లంక అథ్లెట్ చేరాడు. 2024 ఒలింపిక్ ఫైనల్ తర్వాత పథిరగే తొలిసారి ఉత్తమ ప్రదర్శన ఇచ్చాడు. రెండు సార్లు వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన ఆండర్సన్ పీటర్స్ డైమండ్ లీగ్‌లో జావెలిన్‌ను కేవలం 83.91 మీటర్ల దూరం మాత్రమే విసిరాడు. ఇక ప్రపంచ పోటీల్లో కాంస్య పతకం గెలిచిన కుర్టిస్ థాంప్సన్ ఈసారి జావెలిన్‌ను 83.89 మీటర్ల దూరం విసిరి మూడవ స్థానంలో నిలిచాడు. శ్రీలంక క్రీడాకారుడు తన తొలి ప్రయత్నంలో జావెలిన్‌ను 84.49 మీటర్ల దూరం విసిరాడు. ఇక తన రెండో ప్రయత్నంలో జావెలిన్ ను 90 మీటర్లు దాటించాడు. ఈ క్రమంలో అతను జావెలిన్‌ను 90 మీటర్ల దూరం విసిరిన ఆసియా వ్యక్తిగా రికార్డు క్రియేట్ చేశాడు. గతంలో వాడా డైమండ్ లీగ్‌లో 20 ఏళ్ల క్రితం ఆండ్రియాస్ థార్కిడ్ సన్ నమోదు చేసిన 90.34 మీటర్ల రికార్డును రుమేశ్ దాటేశాడు. అయితే ఆ రికార్డును బ్రేక్ చేస్తూ లంక అథ్లెట్ తన జావెలిన్‌ను 92.62 మీటర్ల దూరం విసిరాడు. తాజా ఫీట్‌తో లంక అథ్లెట్ తన ఖాతాలో కొత్త రికార్డు వేసుకున్నాడు. జావెలిన్‌ను 90 మీటర్ల మార్క్ దాటించిన నాలుగవ ఆసియా క్రీడాకారుడిగా నిలిచాడు. గతంలో చైనీస్ తైపియి అథ్లెట్ చెంగ్ చావో సున్(91.36), నీరజ్ చోప్రా(90.23), ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్ ఉన్నారు.



# 100 కథలు రిజెక్ట్.. ఎట్టకేలకు కొత్త సినిమాను లైన్‌లో పెట్టిన వైష్ణవ్ తేజ్!

'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆదికేశవ ఇచ్చిన దెబ్బ వైష్ణవ్ మీదా చాలా పడింది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి

# బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సునామీ.. తొలిరోజే రూ. 135 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ రా అండ్ రస్టిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద తొలిరోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. గురువారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే ఏకంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను సృష్టించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ అద్భుతమైన ఓపెనింగ్స్‌తో భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో గురువారం నాడు సుమారు రూ. 51 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించగా, బుధవారం నాటి పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 18.50 కోట్లు రాబట్టింది. దీనితో మొత్తంగా ఇండియా నెట్ కలెక్షన్ రూ. 69.50 కోట్లకు చేరింది. ఇక ఇండియా గ్రాస్ కలెక్షన్ దాదాపు రూ. 82.49 కోట్లుగా నమోదు కాగా, ఓవర్సీస్ గ్రాస్ సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. మరోవైపు వర్కింగ్ డే అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని థియేటర్లలో దాదాపు 68 శాతం ఆక్యుపెన్సీతో ప్రేక్షకులు థియేటర్లకు బారులు తీరారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు ముఖ్య పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతుండటంతో, వీకెండ్ ముగిసే సరికి ఈ కలెక్షన్ల జోరు మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం.. టీజర్ రిలీజ్



టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్ర చేస్తున్న సినిమా 'ద ఇండియన్ స్టోరీ'. మన దేశంలో పురుగు మందుల వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయే అంశం ఆధారంగా ఈ మూవీ తీశారు. ఇందులో కాజల్.. న్యాయవాదిగా కనిపించనుంది. కోర్ట్ రూమ్ డ్రామాగా దీన్ని తెరకెక్కించారు. వచ్చే నెల 24న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. అయితే సినిమాలోని విజువల్స్ ఏం చూపించకుండా కాన్సెప్ట్ ఏం ఉండబోతుందనే స్లైడ్స్ మాత్రమే వేశారు. 'మనం ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం', '50 వేలకు పైగా మెట్రిక్ టన్నుల పురుగు మందులు వాడుతున్నాం', '20 కోట్ల మంది ప్రజలు వీటి బారిన పడ్డారు', 'ప్రతి మూడు కుటుంబాల్లో ఒకటి క్యాన్సర్‌తో పోరాడుతోంది', 'ప్రతి నిమిషానికి ఒకరిద్దరు చనిపోతున్నారు', 'ప్రతి ఏడాది 10 లక్షల మందికి పైగా చనిపోతున్నారు', ఇదే 'ద ఇండియా స్టోరీ' అని చూపించారు. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.




====================== ✨ కిడ్స్ స్పెషల్ స్టోరీ ✨ ======================

🐰 గర్వపడే కుందేలు – తెలివైన తాబేలు 🐢

📢 రేస్: కుందేలు వేగంగా పరుగెత్తింది. తాబేలు నెమ్మదిగా కానీ ఆగకుండా ముందుకు సాగింది. 🏁

😴 మధ్యలో: కుందేలు గర్వంతో ఒక చెట్టు కింద పడుకుంది. తాబేలు ఆగిపోకుండా సాగింది.

🏆 ఫలితం: తాబేలు గమ్యాన్ని చేరుకుని గెలిచింది! కుందేలు ఆలస్యంగా నిద్రలేచింది.

💡 నీతి: నెమ్మదిగా అయినా నిరంతరం ప్రయత్నిస్తే విజయం ఖాయం. గర్వం ఓటమిని ఇస్తుంది.

📌 ప్రెజెంట్ చేసినవారు: ✍️ msdy creation (sai) 📞 9666555483 ----------------

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223